


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 423 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 23 మే 2025 | వెల : 4/-


# తెలుగు టెలివిజన్ కార్మికుల అండ్ కళాకారుల అభివృద్ధి సంక్షేమమే మా ధ్యేయం





**రాజేంద్రనగర్,మే22(సూర్యరేఖ)** అమీర్ పేట్ హైదరాబాద్ తెలుగు టెలివిజన్ అండ్ డిజిటల్ మీడియా టెక్నీషియన్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మికుల,కళాకారుల సంక్షేమం,అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తామని శ్రమ దోపిడీని అడ్డుకుంటామని తెలియజేశారు.టీవీ సీరియల్ టెక్నీషియన్స్ వర్కర్స్ మరియు కళాకారుల పేమెంట్స్ ఎన్నో నెలలుగా బకాయిలు ఉండి కుటుంబాలతో వారు పడుతున్న కష్ట పరిస్థితిని అర్థం చేసుకొని తెలుగు టెలివిజన్ ప్రొడ్యూసర్స్ తెలుగు టీవీ ఛానల్స్ వారితో సమన్వయం చేసి బకాయి పడ్డ పారితోషికాలని ఇప్పించడానికి చాలా సమావేశాలు చర్చలు ప్రయత్నాలు చేసి సఫలీకృతులై విజయవంతంగా టెలివిజన్ టెక్నీషియన్స్,కళాకారులకు వారి పారితోషకాలన్ని ఫెడరేషన్ ద్వారా అందించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ కళాకారుల సీరియల్ పారితోషికాలు బకాయిలు ఉన్నందున అవి రావడానికి సహాయ సహకారాన్ని అందించిన టీవీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ నాని,జనరల్ సెక్రెటరీ విజయ్ కుమార్,ట్రెజరర్ నరేందర్ రెడ్డి గార్లకు,టిఎంటీడి ఆర్టిస్ట్ యూనియన్ ప్రెసిడెంట్ ఏ.రాజశేఖర్,జనరల్ సెక్రెటరీ బి.నూకరాజు ట్రెజరర్ ఎస్ఆర్ఎస్ ప్రసాద్ జాయింట్ సెక్రెటరీ కే.రామ్మోహన్ పిఆర్ఓ గోంగూర శ్రీనివాసరావు యూనియన్ కమిటీ ధన్యవాదములు తెలియజేశారు.టీవీ కార్మికుల శ్రమదోపిడిని ఐకమత్యంగా అడ్డుకుంటామని బకాయిలు ఉన్న పారితోషికాలని ఐకమత్యంగా ఉండి పోరాడి సాధించుకుంటామని టీవీ ఫెడరేషన్ తెలియజేయడం జరిగింది. యూనియన్ గౌరవ అధ్యక్షులు బాలిరెడ్డి పృథ్వీరాజ్ మాట్లాడుతూ. తెలుగు సినీ అండ్ టీవి రంగ కార్మికులు యూనియన్ కళాకారుల హక్కుల కోసం అహర్నిశలు కష్టపడి న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేశారు.



# సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి





**రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే**
**టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,మే22(సూర్యరేఖ)** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులపై ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. మైలారదేవులపల్లి డివిజన్ దుర్గానగర్ లోని దుర్గా కన్వెన్షన్ హాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,చల్లా నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలన్నారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో మాదిరిగా మండలాల్లో పార్టీ ఓట్ల శాతం పెంపునకు కృషి చేయాలన్నారు. కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు.అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా కొత్త పాత తేడా లేకుండా పార్టీకి కష్టపడి పని చేసే వాళ్లకి గుర్తించి పార్టీలో మంచి స్థానం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్,టిపిసిసి రంగారెడ్డి



జిల్లా అబ్జర్వర్ ధారాసింగ్,మండల పార్టీ అధ్యక్షులు, డివిజన్ పార్టీ అధ్యక్షులు,మున్సిపల్ పార్టీ అధ్యక్షులు,ఎస్టీ,ఎస్సీ,బీసీ,మైనారిటీ,మహిళ విభాగాల నాయకులు,యువజన కాంగ్రెస్ అండ్ ఎన్ఎస్ యుఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్స సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా నివాళి



**రాజేంద్రనగర్,మే22(సూర్యరేఖ)** సిఐటియు రాజేంద్రనగర్ భావన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బచ్చలకూర స్వామి అధ్యక్షతన పర్స సత్యనారాయణ వర్ధంతి కాటేదాన్ చౌరస్తాలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్రనగర్ మండలం కార్యదర్శి జాజాల రుద్రకుమార్ హాజరై ఆయన మాట్లాడుతూ...అతని కర్తవ్యం అనేక మలుపులు తిరిగిన బోధించినట్టుగా రాజకీయ భూగోళ శాస్త్రవేత్త పాఠశాలలని అన్ని స్థానాలలో ఎవరు చెప్పలేనంతగా ఇతను కార్మిక వర్గ చైతన్యం చేశాడు.వయసుతో పని లేకుండా టైం లేకుండా పనిచేస్తున్న సమయంలో పర్స సత్యనారాయణ అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ శిక్షణ పొందుతూ కార్మికులందరికీ సింగరేణి,అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని ధర్నాలు,చేస్తూ యువకులను నిరుపేదలను ఎప్పటికప్పుడు ప్రపంచ పరిణామాలు కార్మికులకు తెలియజేస్తూ చైతన్య పరిచే వక్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా సత్తనపల్లి తాలూకా కమ్మ పాడు గ్రామంలో వెంకటమ్మ రాజులకు జన్మించి నాలుగో తరగతి చదువుకొని తర్వాత తెనాలిలో 1937 వరకు అక్కడే చదువుకున్నాడు. గుంటూరులో విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ సహకారంతో చదువుకున్నాడు. పై చదువులు ఉదయం లేచి ఇంటింటికి పేపరు వేసేవాడు.1943 సంవత్సరంలో సింగరేణి కంపెనీలో ఉద్యోగంలో చేరాడు 1946వ సంవత్సరం వరకు పనిచేశారు.కార్మికులతో దగ్గర సంబంధం ఏర్పాటు చేసుకొని అప్పుడు ఉన్నటువంటి శేషగిరి రావు,ట్రేడ్ యూనియన్ నాయకుడు చూపు పర్స సత్యనారాయణపై పడింది.కార్మికుల సమస్యలపై పోరాడుతున్న పర్సని సింగరేణి సంస్థ ఉద్యోగం నుండి తొలగించింది.అప్పుడు నాలువేల మందితో హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.యజమాన్యానికి దిక్కుతోచక తిరిగి ఆయనని ఉద్యోగంలోకి తీసుకోవడం జరిగింది పోరాట ఫలితంగా అలా తన ఉనికిని కాపాడుకుంటూ కార్మికుల శ్రేయస్ కోసం పనిచేసినటువంటి కార్మిక ఉద్యమ నిర్మాత ఆదర్శ నేత అమరజీవి కామ్రేడ్స్ పర్స సత్యనారాయణ పదవ వర్ధంతి నేడు సిఐటియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉద్యమ నిర్మాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు సింగరేణి గని అని ఆయనను పిలుస్తారు.ఆయనను స్మరించుకుంటూ నిరంతరం కార్మికులు తమ సమస్యల పైన అధ్యయం చేస్తూ పోరాడుతున్న హక్కులను సాధించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శాంతి కిరణ్,కాటేదాన్ ఇండస్ట్రీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎండి ఫయాజ్ అజయ్ చెన్నయ్య ప్రవీణ్,సచిన్,శ్రీనివాస్,టి వెంకటేష్ గౌడ్,శశికాంత్,దత్తు,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు వెంటనే తరలిస్తాము..



**రామాయంపేట,మే 21(సూర్యపేట)** అకాల వర్షాలతో రైతులు ఆందోళన చెందవద్దని,రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని తహసీల్దార్ రజినికుమారి తెలిపారు.రామాయంపేట మండల వ్యాప్తంగా బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో దాన్యం తడిసిపోయిందని,క్షేత్రస్థాయిలో రెవేన్యూ అధికారులు పర్యటించి వివరాలు సేకరిస్తున్నామని.తడిసిన ధాన్యం రైస్ మిల్లులకు తరలించేందుకు ఏర్పాటు చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు.ఇప్పటి వరకు రెండు లక్షల బస్తాల ధాన్యం కొనుగోలు చేశామని,మరో 30 లారీల వరకు ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని తెలిపారు.రైతులు సహకరించి ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్ కవర్లు ఏర్పాటు చేసి రక్షణ చేసుకోవాలని సూచించారు.మండల వ్యాప్తంగా 16 సెంటర్లలో 9 సెంటర్లు మూసివేసామని,మరో ఏడు సెంటర్లలో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు.

# విద్యను వ్యాపార దృక్పదంతో కాకుండ సేవ దృక్పదంతో బోధించాలి





**మెహిదీపట్నం,మే22 (సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన లెజెండ్స్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ నాంపల్లి నియోజకవర్గం,గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ పాల్గొని ప్రారంబించడం జరిగింది. ఈ సందర్భముగా స్కూల్ ప్రిన్సిపాల్ కాన్వి దేవి మర్యాదపూర్వకంగా గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీని సాధరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భముగా దేవర వంశీ మట్లాడుతూ. విద్యను వ్యాపార దృక్పదంతో కాకుండ సేవ దృక్పదంతో బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాజాపా నాయకులు అనిల్,తధితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

**ప్రైమరీ ఉపాధ్యాయుల శిక్షణా తరగతులను సందర్శించిన జిల్లా విద్యాధికారి రాధాకిషన్**




**నిజాంపేట,మే22(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడవరోజు ప్రైమరీ ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ఈమేరకు గురువారం జిల్లా విద్యాధికారి రాధకిషన్ హాజరై శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ. విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే కృత నిత్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నామని. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా కృషి చేయాలన్నారు. ఉన్నత ప్రాథమిక పాఠశాల స్థాయి ఉపాధ్యాయులు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొంటున్నారని వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని. ఈ అవకాశాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యాదగిరి,ప్రైమరీ ఉపాధ్యాయులు మోహన్ వెంకటేష్ శ్రీకాంత్, మహేశ్వర్,పరశురాములు రాజు ప్రవీణ్, స్వప్న,రాజశేఖర్,సాగరిక,సిఆర్పి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులు బాగా చేయకపోతే పేదలకు విద్య దూరమయ్యే ప్రమాదం






**రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారులు వెంకట్ రెడ్డి**

**నిజాంపేట,మే22(సూర్యరేఖ)** ప్రభుత్వ బడులను బాగుచేయకపొతె పేదలు,దళిత బహుజనులకు విద్య దూరమయ్యే ప్రమాదం పొంచి వున్నదని రాష్ట్ర విద్యా కమిషన్ సలహదారులు,యంవిఎఫ్ జాతీయ కార్యదర్శి ఆర్.వెంకట్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిజాంపేట మండల కేంద్రంలో గురువారం దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం హక్కులు,చట్టాలు,సామాజిక,ఆర్ధిక రాజకీయ పరిస్థితులు నాయకత్వ లక్షణాలపై శిక్షణ శిబిరం నిర్వహించారు. విద్యా హక్కులు అమలు పరిస్థితి సవాళ్ళు పరిష్కారాలు అనే అంశంపై రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారులు ఆర్.వెంకట్ రెడ్డి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవంటున్న ప్రభుత్వానికి మా భర్తలు తాగె మద్యం ద్వారా వచ్చె ఆదాయంతో ప్రభుత్వ పాఠశాలలను బాగు చేయాలని మహిళలు సూచిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి ప్రభుత్వానికి విద్యా కమిషన్ ద్వారా సూచించామని తెలిపారు. ప్రవేట్ పాఠశాలకుదీటు గా ప్రతి మండలం నాలుగు ఆధునిక పాఠశాలల ను నిర్మించాలని,ప్రభుత్వ బడులకు వెళ్ళే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ప్రవేట్ పాఠశాల ఫీజుల దొపిడిని ఆరికట్టాలన్నారు. రాజకీయ నాయకుల,డబ్బులు ఉన్న వారి ధనవంతుల,పేదల పిల్లలకు సమాన విద్యను అందించాలన్నారు. ప్రభుత్వ,ప్రవెట్ పాఠశాలలో చదువుతున్న 50 శాతం పిల్లలకు బడికి పొయిన చదువు రావడం లేదన్నారు 1960 సంవత్సరం నాటికి అందరికి విద్యను అందించాలి డాక్టర్ అంబేద్కర్ చెప్పాడని గుర్తు చేశారు. ప్రభుత్వ విద్య రక్షణకు విద్య యుద్ధం ఉద్యమం చేపట్టాలన్నారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ నాయకత్వ లక్షణాలపై మాట్లాడుతూ. బుద్దుడు పూలే అంబేడ్కర్ సిద్దాంతం వెలుగులు నాయకులు త్యాగన్ని అలవర్చుకొవాలన్నారు. నాయకులకు వినే లక్షణం వుండాలన్నారు. ఓర్పు సహనం,నిస్వార్థాలను అలవర్చుకొవాలన్నారు. ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉండాలన్నారు. మానవత్వాన్ని పెంపొందించుకొని సమాజ మార్పు కొసం అంకిత భావంతో పని చేస్తే చిత్తశుద్ధి కలిగిన నాయకులుగా ఎదగలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్,జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్ సమన్వయం చేయగా,రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల కర్ణాకర్,సిద్దిపేట జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు,కామారెడ్డి జిల్లా నాయకులు ప్రభాకర్,బి.ప్రభాకర్,మహిళ కార్యకర్త నిజాంపేట మండల డిబిఎఫ్ అధ్యక్షులు బ్యాగరి చంద్రం,బ్యాగరి రాజు యాదుల్ నర్సింలు రామస్వామి,ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గురుపీఠంలో జరిగే విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆహ్వాన పత్రిక అందజేత...



**శివంపేట,మే22 (సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని గూడూరు గ్రామంలోని గురు పీఠంలో జరిగే విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీ ఈటల రాజేందర్ ని వారి నివాసములో శ్రీ గురు పీఠం పౌండర్ చైర్మన్ శ్రీ జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్,హనుమకొండ నియోజకవర్గం వడ్డేపల్లి కార్పొరేటర్ శ్రీదాస్యం అభినవ్ భాస్కర్,భారతీయ జనతా పార్టీ నాయకులు ఈటెల రాజేందర్ ని కలిసి శాలుతో సత్కరించి,శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ నిర్మించిన శ్రీదత్తాత్రేయ మహాస్వామి గురుపరంపర దివ్యమూర్తుల ప్రాణ ప్రతిష్ట,ఆది వృక్షాల పంచవటి,శ్రీ షిరిడి సాయిబాబా దివ్యమూర్తుల ప్రాశిష్టాన్ని తెలియజేసి జూన్ 5వ తారీఖున జరిగే ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానించి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగినది. గౌరవనీయులు శ్రీ ఈటెల రాజేందర్ స్పందిస్తూ తప్పకుండా ప్రతిష్ట కార్యక్రమానికి వస్తామని చెప్పారు.

## గురు పీఠంలో జరిగే విగ్ర ప్రతిష్ట మహోత్సవానికి ఆహ్వానపత్రిక అందజేత...



**శివంపేట,మే 22 (సూర్యరేఖ)** సోంపేట మండలంలోని గూడూరు గ్రామంలోని ఊరి పీఠంలో జరిగే విగ్ర ప్రతిష్ట మహోత్సవానికి ప్రముఖ సాయితత్వ ప్రచారకులు,600లకు పైగా సాయి జ్ఞాన యజ్ఞములు నిర్వహించిన బ్రహ్మ శ్రీ కృష్ణావర్జుల రాజేంద్రప్రసాద్ ని శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ తరపున జూన్ 5వ తారీఖున విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికను ట్రస్ట్ సభ్యులు శ్రీమారేళ్ల మోహన్ రావు అందచేయడమైనది.

## ఎంఎస్ మక్తాలో పర్యటించిన అధికారులు..



**రాజేంద్రనగర్,మే22(సూర్యరేఖ)** జలమండలి ఓఅండ్ ఎం డివిజన్-6 పరిధిలోని సోమాజిగూడ,ఎంఎస్ మక్తాలో స్థానిక కార్పోరేటర్ తో కలిసి అధికారులు పర్యటించారు. ప్రతి వర్షాకాలానికి వరదనీరు చేరడంతో లోతట్టు ప్రాంతమైన ఎంఎస్ మక్తాలో సరైన సేవరేజ్ అవుట్ లెట్ లేకపోవడంతో వరద నీరు నిలిచి జలమండలి సరఫరా చేస్తున్న పైపుల్లోకి చేరి సప్లై సమయంలో మొదటి 5 నిమిషాలు కొంతమందికి రంగునీరు (వర్షపునీరు) సరఫరా అవుతున్నట్టు ఫిర్యాదులు అందుకున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక జనరల్ మేనేజర్ హరిశంకర్ కార్పోరేటర్ తో కలిసి ఈ ప్రాంతం ఇరుకైన సందులు ఉండడంతో ఎయిర్ టెక్ వాహనం వెళ్ళే వీలులేని ప్రాంతం కావడంతో డీ సిల్టింగ్ పనులు ఆలస్యం అవుతున్న కారణంగా ఈ సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. అయినా ఎప్పటికప్పుడు సేవరేజ్ లైన్లలో పూటికతీత పనులు చేపట్టి సమస్యలను అధిగమిస్తామని చెప్పారు.

# అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,మే 22 (సూర్యరేఖ)** హనుమాన్ జయంతి సందర్భంగా ఎన్ జిఆర్ఐ హబ్సిగూడ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లో గురువారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజల పైయి ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈ.ఓ. వెంకన్న,సల్లా రాజీ రెడ్డి,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,దేవాలయ కమిటీ సభ్యులు బికుమల్లా అంజయ్య గుప్తా,ఈగ అంజనేయులు,తుమ్మల దేవి రెడ్డి,వర్కాల మదన్ గౌడ్,ధర్మేంద్ర నాయక్ అమరేశ్వరి,రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్, మే 22 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లోని ఎన్జీఆర్ఐ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ శ్రీఅభయాంజనేయ స్వామి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ముఖ్యంగా వారి ఆశీస్సులు కేసీఆర్, బండారి కుటుంబ సభ్యులపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఈ.వో కడలి వెంకన్న,ఆలయ ప్రధాన అర్చకులు రవీంద్ర శర్మ,జూనియర్ అసిస్టెంట్ పెద్దిగారి శ్రీకాంత్,అర్చకులు సంతోష్ శర్మ,శ్రీకాంత్ శర్మ,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏదుళ్ళ కొండల్ రెడ్డి,కోకొండ జగన్,ఫోటో బాలు,ముద్దం శ్రీనివాస్ యాదవ్ శ్యామ్,బంటి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యరెడ్డి వర్మ జయంతి





## పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్,మే22(సూర్యరేఖ)** భాగ్యరెడ్డి జయంతి సందర్భంగా మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...భాగ్యరెడ్డి వర్మ ఒక గొప్ప సామాజిక సంఘ సంస్కర్త అంటరానితనానికి వ్యతిరేకంగా జోగిని దేవదాసి వ్యవస్థల నిర్మూలనకు కృషి చేశారని,అణగారిన వర్గాల ఉన్నతికి పాటు పడ్డారని కొనియాడారు. స్వాతంత్ర్యంకు ముందు దళితుల హక్కులు సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని హైదరాబాద్ సంస్థానంలో అనేక దళిత బాలికల పాఠశాలలను స్థాపించి,వేల మంది విద్యార్థులకు విద్య అందించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడని అన్నారు.స్వాతంత్రం రాక ముందే సమాజంలో నెలకొని ఉన్న అనేక సామాజిక వివక్షతలు,అసమానతలు,మూఢ నమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్,ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, రిసర్వ్ ఇన్స్పెక్టర్ శైలందర్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..




**నిజాంపేట,మే22(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గురువారం రెండవ హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలోని పెరుమాండ్ల హనుమాన్ దేవాలయంలో జీడి చిన్న అంజాగౌడ్ దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి చందనాభిషేక కార్యక్రమాలతో పాటు దూపా దీప నైవేద్యాలు సమర్పించారు.గ్రామ ప్రజలందరిపై ఆ ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని మండల ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బజార్ ప్రశాంత్ గౌడ్,జీడి అజయ్ గౌడ్,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, నాయిని లక్ష్మణ్,జీడి చంద్రకాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టకు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,కి ఆహ్వానం..



**నిజాంపేట,మే22(సూర్యరేఖ)** మండల పరిధిలో బచ్చురాజుపల్లి గ్రామంలో ఈ నెల 30న జగదాంబ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని బుధవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నరేందర్ నాయక్, విట్టల్ నాయక్,బాల్య నాయక్,గన్యా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రకు వెళ్తున్న మైనార్టీ నేతకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,మే22(సూర్యరేఖ)** మీర్ పేట్ హెచ్ బీకాలనీ డివిజన్ పరిధిలోని డైమండ్ హిల్స్ కాలనీ నుండి హజ్ (పవిత్ర స్థల సందర్శన) యాత్రకు వెళ్లనున్న మైనారిటీ నాయకులు మహమ్మద్ ఇబ్బాల్ ను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి పూలమాలవేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...హజ్ యాత్ర సంపూర్ణంగా విజయవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,డైమండ్ హిల్స్ కాలనీవాసులు హబీబుద్దిన్,స్థానిక నాయకులు నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య..





**నిజాంపేట,మే22(సూర్యరేఖ)** అప్పుల బాధతో వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.ఈ మేరకు పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కంపే పరశురాములు (34) ట్రాక్టర్ కొనుక్కుని ఫైనాన్స్ కిస్తీలు కట్టకపోగా బాకీలు కావడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి చీరతో ఉరివేసుకొని మరణించడం జరిగింది. మృతుని తండ్రి మల్లయ్య,ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్చార్జ్ ఎస్ఐ సృజన పేర్కొన్నారు.

# ఉప్పల్ డివిజన్‌కు సీఎం రేవంత్ రెడ్డి చొరవతో రూ.5.60 కోట్ల నిధులు మంజూరు

**కార్పొరేటర్ మందముల రజితా పరమేశ్వర్ రెడ్డి**




**ఉప్పల్,మే22(సూర్యరేఖ)**ఉప్పల్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.5.60 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఉప్పల్ గాంధీనగర్‌లోని రాజీవ్ కల్యాణ మండపం బ్యాలన్స్ పనికి రూ.85 లక్షల నిధులు,గాంధీనగర్ శ్మశానవాటిక అభివృద్ధి, మరమ్మతు పనులకు రూ.87 లక్షల నిధులతో వెయిటింగ్ హాల్,పాత్‌వే,ఇతర మైనర్ మరమ్మతులను చేపట్టనున్నట్లు వివరించారు. ఉప్పల్ శాంతినగర్ శ్మశానవాటిక అభివృద్ధి, మరమ్మతు పనులకు రూ.90 లక్షల నిధులతో వెయిటింగ్ హాల్,ప్రహరీగోడ నిర్మాణాలు,ఇతర మైనర్ మరమ్మతులను,ఉప్పల్ వెంకటేశ్వర కాలనీ సత్యనగర్,శాంతినగర్‌లలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.50 కోట్ల నిధులు ఉప్పల్‌హిల్స్, శ్రీసాయికాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.90 లక్షల నిధులు,డివిజన్‌లోని ఇతర కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణాలకు రూ.58 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు.అడిగిన వెంటనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

# అద్దంకి దయాకర్ ను దూషిస్తూ ట్రోల్ చేస్తున్న వ్యక్తులపై హైదరాబాద్ సైబర్ క్రైం డిసిపికి పిర్యాదు





**హైదరాబాద్,మే22(సూర్యరేఖ)**సామాజిక ఉద్యమనేత శాసనమండలి సభ్యులు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అద్దంకి దయాకర్ పై వివిధ సామాజిక మీడియాల ద్వారా అసభ్యపదజాలంతో దూషిస్తున్న కొందరి వ్యక్తులపై మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్ గురువారం హైదరాబాద్ లో సైబర్ క్రైం డీసీపీ డి.కవితని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. అద్దంకి దయాకర్ పైన వాట్సప్,ఫేస్బుక్,యూట్యూబ్ లలో కొందరు పనిగట్టుకొని అసత్యపు ప్రచారాలతో ట్రోల్స్ చేయడమే కాకుండా,పరుష పదజాలంతో దూషిస్తున్నారని పేర్కొన్నారు.వారిపై ఛట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.సైబర్ క్రైమ్ పోలీసులను కలిసిన వారిలో మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి భైరి రమేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకోటి రవికాంత్,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మహేందర్,మంచినీల హరి తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలోని పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు







**కాంగ్రెస్ నాయకులు..**

**బెల్లంపల్లి,మే22(సూర్యరేఖ)** బెల్లంపల్లి ఎమ్మెల్యే ఆదేశాలతో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా కన్నాల హైవే పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు నాతరి స్వామి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. అనంతరం కమిటీ అధ్యక్షుడు సాంబశివరావు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.భక్తులకు స్వయంగా తమ చేతితో అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఓబీసీ కో-చైర్మన్ బండి లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు అసం అఖిల్ కాంగ్రెస్ నాయకుడు బండి రాము దంపతులు కాంగ్రెస్ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతోత్సవంలో పాల్గొన్న కంది శ్రవణ్ రెడ్డి

**ఉప్పల్ ,మే22 (సూర్యరేఖ)**హబ్సిగూడ డివిజన్ లోని హబ్సిగూడ ఎన్.జి.ఆర్.ఐ శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జన్మోత్సవం (జయంతి) ప్రత్యేక పూజలో మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కంది శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ... ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఆలయం ఈవో వెంకన్న,ఆలయ ప్రధాన అర్చకులు రవీంద్రశర్మ, జూనియర్ అసిస్టెంట్ పెద్దిగారి శ్రీకాంత్,అర్చకులు సంతోష్ శర్మ,శ్రీకాంత్ శర్మ ధర్మకర్తలు బికుముళ్ళ అంజయ్య,ఈగ అంజయ్య,దేవిరెడ్డి ధర్మేంద్రనాయక్ (ధర్మా),రాఘవేంద్ర, మదన్ గౌడ్,అమరేశ్వరీ,ఆలయ అర్చకులు,తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,మే22 (సూర్యరేఖ)** రామాంతపూర్ శ్రీనగర్ కాలనీలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభతో స్వాగతం పలికి ఆహ్వానించారు.అనంతరం ఆలయ మండపంలో పరమేశ్వర్ రెడ్డికి ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆత్మీయ స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆనందరావు రాజమౌళి పరివే ద వెంకటేశ్వర రావు,యాదగిరిరెడ్డి,రామబ్రహ్మం,రాజా మల్లు పిచ్చయ్యచౌ దరి బాలస్వామి సందీప్,జంగారెడ్డి పెంటయ్య,జలీల్ పాషా శ్రీకాంత్ యాదవ్,నామ్ రాజిరెడ్డి,ఉపేందర్ రెడ్డి,ముత్యాల జంగయ్య సతీష్ గౌడ్ సందీప్ భాస్కర్ షాగా శ్రీధర్, శంకర్ అరుణ్ సాయి జంగయ్య, సత్యనారాయణ మల్లేష్ అంజయ్య,నరేష్, నరసింహరెడ్డి శివ,తదితరులు పాల్గొన్నారు.

## జాన్సన్ గ్రామర్ స్కూల్ ఆవరణలో ముంపు సమస్య త్వరలో పరిష్కరిస్తాం..

**నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్**



**ఉప్పల్,మే22 (సూర్యరేఖ)** నాచారంలో దాదాపుగా 9 సంవత్సరాల క్రితం అన్ని ముంపు ప్రాంతాలలో డ్రైనేజీలు,వర్షపునీటి డ్రెయిన్లు ఏర్పాటు చేయడం జరిగింది.కేవలం జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద చిన్న వర్షం వచ్చిన మోకాలు లోతు నీళ్లు నిలిచి ఉంటున్నాయి.ఈ సమస్య పరిష్కరించడానికి చాలా ప్రయత్నాలు చేయడం జరిగింది.కానీ లెవెల్ సమస్య వల్ల ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయారు.కానీ తొందరలోనే ఈ సమస్యకు పరిష్కారం దిశగా పనులు రూపొందించి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఈ.ఈ. నాగేందర్,డి.ఈ.బాలకృష్ణ ,ఏ.ఈ.లు కీర్తి,వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్,బారాస నాయకులు సాయి జన్ శేఖర్ భూపాల్ రెడ్డి,రాంబాబు, నారాయణరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## చిలకేశ్వరగుట్టపై ఘనంగా అభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు, జయంతోత్సవం..

**ఆలయ ధర్మకర్త గుడి స్వర్ణ మధుసూదన్ రెడ్డి**



**ఉప్పల్,మే 22(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లో చిలకేశ్వర గుట్టపైన ఆలయ ధర్మకర్త గుడి స్వర్ణ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు, జయంతోత్సవం ఎంతో అంగరంగ వైభవంగా,కన్నుల విందుగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, బండారి నీలంరెడ్డి,కార్పొరేటర్ సాయిజెన్ శేఖర్,వివిధ పార్టీల రాజకీయ నాయకులు కాలనీల అధ్యక్షులు,చిలుకానగర్ వాసులు,యువత,అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఈరెల్లి రవీందర్ రెడ్డి,పల్లె నర్సింగ్ రావు,రాచలూరి రామకృష్ణ,సంతోష్ రెడ్డి, తిరుమలేష్, మున్నా,కన్నా,రాజు,రవీందర్,గిరి, వీరారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మత్తుమందు ఇచ్చి దొంగతనం చేస్తున్న ముఠా అరెస్ట్



**కామారెడ్డి,మే22(సూర్యరేఖ)** గోవులకు కొందరు దుండగులు మత్తుమందు ఇంజక్షన్లు ఇచ్చి దొంగతనం చేస్తున్న ముఠాను జిల్లా సిసిఎస్ పోలీసులు చకాచోక్యంగా గుర్తించి పట్టుకున్నట్టు పోలీస్ కమిషనర్ పోతరాజు సాయి చైతన్య వెల్లడించారు.మహారాష్ట్రకు చెందిన ముఠాలోని ఆరుగురు సభ్యులను పట్టుకొని దెగ్లూరు పోలీసులకు అప్పగించినట్లు సిపి వెల్లడించారు. సిపి సాయి చైతన్య వెల్లడించిన ప్రకారం వివరాలు ప్రకారం..నిజామాబాద్ పోలీస్ కమిషనర్ రేట్ పరిధిలో ఆవులకు మత్తుమందు ఇంజక్షన్లు ఇచ్చి వాటిని ఇనోవా వాహనంలో సహా ఇతర వాహనాల్లో దొంగతనంగా తరలించే ముఠాను పట్టుకోవడానికి నిజామాబాద్ సిపి సాయి చైతన్య సిసిఎస్ అధికారులను ఆదేశించారు.సిపి ఆదేశాల ఉత్తర్వుల ప్రకారం నిజామాబాద్ సిసిఎస్ ఇన్స్పెక్టర్ సురేష్ తన సిబ్బంది యాదగిరి సుభాష్ నీలేష్ నరేష్,లతో కలిసి నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆవులకు మత్తుమందు ఇంజక్షన్లు ఇచ్చి దొంగతనంగా ఇతర ప్రాంతాలకు తరలించే ముఠాను పట్టుకోవడానికి మహారాష్ట్రలోని నాందేడ్ కు వెళ్లి రెండు రోజుల పాటు వారి గురించి గాలించారు.అట్టి ముఠా సభ్యులైన నాందేడ్ కు చెందిన సయ్యద్ కుమార్, సయ్యద్ ఆమేన్,అబ్దుల్ కలాం,ముంబైకి చెందిన సమీర్ అలీ,ఖురేషి మెహబూబ్ల ఆరుగురు నిందితులను సిసిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారి నుండి వారు వాడుకుంటున్న ఇన్నోవా కారును ప్రెస్ పోలీస్ బోర్డులు తగిలించుకొని,దొంగ నెంబర్ ప్లేట్లు పెట్టుకొని తీసేసిన కారును సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్యం దెగ్లూరు పోలీసులకు అప్పగించినట్లు సిపి సాయి చైతన్య తెలిపారు.

## ప్రభూత్వ పథకాలపై తప్పుడు ప్రచారాలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

కురాకుల కృష్ణ



**మెహిదీపట్నం,మే 22 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యంలో కొనసాగుతున్న ప్రభూత్వ ప్రజా పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారాలు చేస్తే ఎంతటి వారైనా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్వాన్ నియోజకవర్గం ఏబ్లాక్ అద్యక్షులు కురాకుల కృష్ణ అన్నారు.ఈ సందర్భంగా గురువారం కార్వాన్ లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కురాకుల కృష్ణ మాట్లాడుతూ...ప్రభూత్వ ప్రజా పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎప్పటికప్పుడు. ఎక్కడికక్కడ ఎండగట్టాలని అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు పూర్తి నిబ్బదతతో కాంగ్రెస్ ప్రభూత్వం పనిచేస్తుందని అన్నారు.ప్రభూత్వం రైతులకు చేసిన రుణమాఫీ వరి రైతులకు అందిస్తు,అదనంగా రూ.500 బోనస్ తీసుకుంటున్నారు. పేదల ఇండ్లకు 200 యూనిట్ల ఉచిత కరేంటు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటివి విస్తృతంగా ప్రచారం చేయ్యాలని,కార్యకర్తలకు సూచించారు.తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని,ఎంతటి వారైన కఠిన చర్యలు తప్పవని కురాకుల కృష్ణ హేచ్చరించారు.

## భాగ్యరెడ్డి వర్మ ఆశయాలను కొనసాగించాలి

జలమండలిలో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి..
జలమండలి ఎండీ అశోక్ రెడ్డి



**రాజేంద్రనగర్,మే22 (సూర్యరేఖ)** ప్రముఖ సంఘ సంస్కర్త,దళిత ఉద్యమ నేత, వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎండీ అశోక్ రెడ్డి హాజరై భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ...ఆది మూలవాసుల చైతన్య వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ అన్నారు.దళిత సంక్షేమం కోసం పాఠశాలలు,వివిధ సంస్థలను స్థాపించి అందరికీ విద్య అందించాలని లక్ష్యంతో హైదరాబాద్ నడిబొడ్డున ఆది హిందూ భవన్ ను ఏర్పాటు చేసిన ఘనత భాగ్యరెడ్డిదని పేర్కొన్నారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయాలను ప్రభుత్వం కొనసాగిస్తూ వారి జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రజలందరూ కూడా భాగ్యరెడ్డి వర్మను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఆనాటి సమాజంలో పేరుకుపోయిన అసమానతలు, దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని పేర్కొన్నారు.బాలికా విద్య కోసం ఆనాడే పరితపించిన మహనీయుడన్నారు.సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా ఆయన రచయితగా, పాత్రికేయుడిగానూ పోరాడారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్లు సుదర్శన్ శ్రీధర్, ఆపరేషన్ డైరెక్టర్-1 అమరేందర్ రెడ్డి,పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్,సీజీఎం జీఎంలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం





## సొసైటీ చైర్మన్ నాగిశెట్టి

**అందోల్,మే22(సూర్యరేఖ)** రాయికోడ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లోని జొన్నలా కేంద్రాని సొసైటీ చైర్మన్ నాగిశెట్టి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నరసింహులు ఆకస్మిక తనిఖీ చేసారు.ఏ ఒక్క రైతుకు ఇబ్బంది కలగకుండా తూకంలో ఏ ఒక్క చిన్న అవకతవకలకు తావు లేకుంట సీరియల్ పద్దతిన పార్టీలకు,అతీతంగా రైతు నష్టపోకుంట చూడాలని అధికారులను ఆదేశించారు.ఏ ఒక్క రైతుకు అధికారులు సహకరించకుంటే వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని,వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చైర్మన్ నాగిశెట్టి అధికారులకు చెప్పడం జరిగింది.

## ప్రైవేట్ స్కూల్ విద్యా హక్కు చట్టానికి మేము వ్యతిరేకం కాదు..

విద్యకు అయ్యే ఖర్చు నేరుగా స్టూడెంట్స్ అకౌంట్స్ లో వేయాలి..
ఉప్పల్ ట్రస్మా ప్రెసిడెంట్ విజయేందర్ రెడ్డి



**ఉప్పల్,మే22 (సూర్యరేఖ)** రాష్ట్రంలో విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి పాఠశాలలో 25 శాతం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్యకు అయ్యే ఖర్చు నేరుగా విద్యార్థులకు ఇవ్వాలని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు నేరుగా విద్యార్థిలకే ఇవ్వడం ద్వారా వారు తమకు నచ్చిన పాఠశాలలో చదువుకుంటారని ఆ మేరకు విద్యార్థులకు అవకాశం కల్పించాలని కోరారు.ఈ మెరకు ఉప్పల్ ట్రస్మా ప్రెసిడెంట్ విజేందర్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రాలు అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని విద్య హక్కు చట్టాన్ని అమలు పరచాలని ఆలోచనలో ఉన్నదని ఆయన పేర్కొన్నారు.అయితే ఇప్పటికే మూడు సంవత్సరాల నుండి బెస్ట్ స్కూల్స్ నిధులు విడుదల కాకపోవడంతో ఆ పాఠశాలల యాజమాన్యాలు ఇబ్బంది పడుతున్నారని,స్కాలర్షిప్స్ నిధులు విడుదల కాక జూనియర్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు ఇబ్బందికి గురవుతున్నారన్నారు.

## కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం.. కాంగ్రెస్ పార్టీ నాయకుల డ్రామా



**రాజన్న సిరిసిల్ల జిల్లా,మే22(సూర్యరేఖ)** ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను మళ్లించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసిఆర్ కు నోటీసులు ఇచ్చి ప్రజల దృష్టిని మళ్లించడానికి నోటీస్ల డ్రామా చేస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లు పరిపాలించి దేశంలోనే అగ్రగామిగా నిలిపిన కేసీఆర్ కు నోటిసులు ఇవ్వడం తెలంగాణను అవమానించడమే,ఈ నోటీసులతో ఏమి చేయలేరని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.వచ్చిన కాడికి దండుకొని వెళ్ళిపోయే ఆలోచనలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని,మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమములో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు శీలం స్వామి తుమ్మన పల్లె శేఖర్ చారి,మొలిగే మహేందర్ ఇంతియాజ్,తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాను సందర్శించిన కార్పొరేట్ జిఎం.సివిల్




**మందమర్రి,మే 22(సూర్యరేఖ)** కార్పొరేట్ జిఎం సివిల్ టి.సూర్యనారాయణ గురువారం మందమర్రి ఏరియాను సందర్శించారు. ఈ సందర్భంగా మందమరి ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్ ఏర్పాటు చేసిన సమావేశంలో జిఎం సివిల్ కార్పొరేట్ టి.సూర్యనారాయణ ఈనెల 31వ తేదీన పదవి విరమణ పొందబోతున్న సందర్భంగా మందమర్రి ఏరియా ఎస్ఓటు జిఎం.విజయ ప్రసాద్, జిఎం కార్యాలయ హెచ్ఓడీలు,సివిల్ అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్క అధికారికి పదవి విరమణ అనివార్యమని, సింగరేణిలో అన్ని ఏరియాలలో చాలా అనుభవం కలిగిన వ్యక్తి అని కొనియాడారు.పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి జీవనం జరగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎంవిజయ్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఈఅండ్ఎం వెంకటరమణ,ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఖాదిర్,పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్,ఏరియా రక్షణ అధికారి రవీందర్, డీజీఎం ఐఈడి రాజన్న, సివిల్ ఎస్ఈ రాము,సివిల్ ఎస్ఈ జయప్రకాష్,డీజీఎం ఎఫ్ఎఆర్ వివిఎస్ ఆర్ కే.ప్రసాద్,మందమరి ఏరియా సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# కమనీయం..కడు రమణీయం.. శ్రీ సీతారాముల కళ్యాణం





**హాజరైన త్రిదండి చిన్న జీయర్ స్వామి**

**మందమర్రి,మే22(సూర్యరేఖ)** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మందమర్రి పట్టణంలోని శ్రీపంచముఖి హనుమాన్ దేవాలయం రజితోత్సవ వేడుకలను త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో శ్రీసీతారాముల కళ్యాణ మహెూత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.సిరి కళ్యాణపు బొట్టును పెట్టీ..మణి బాసికమును నుదుటన కట్టి..పారణిని పాదాలకు పెట్టీ..పెళ్లి కూతురై వెలసిన సీతమ్మ తల్లిని..సంపంగి నూనెను కురులకు దువ్వి..సొంపుగా కస్తూరి నామము దీర్చి.. చెంపజవాజి చుక్కను పెట్టీ..పెళ్లి కొడుకై వెలసిన రామయ్య తండ్రిని..రెండు కన్నులు చాలవేమో అనిపించే విధంగా జరిగిన వేడుకలను ప్రత్యక్షంగా తిలకించేందుకు భక్తులు భారీగా హాజరయ్యారు. మిథిలా మైదానంలో సుందరంగా ముస్తాబైన మండపంలో కళ్యాణోత్సవాన్ని గురువారం కమనీయంగా జరిపించారు.గత ఆరు రోజులుగా కొనసాగుతున్న మహా పూర్ణాహుతి సంపూర్ణం చేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ కాంత్ చార్యుల నేతృత్వంలో రజతోత్సవ వేడుకలలో భాగంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి,శ్రీశ్రీశ్రీ దేవానంద రామానుజ స్వామి 108 అనుభవజ్ఞులైన వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ శ్రీ సీతారాముల పట్టాభిషేకం కళ్యాణ మహెూత్సవ ఘట్టాలను కనుల పండుగలా నిర్వహించారు. కళ్యాణ వేడుకలను 5 వేలకుపైగా భక్తులు తిలకించారు. అనంతరం అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి ఆ సీతా రామాంజనేయ కృపకు పాత్రులైనారు.ఈ సందర్భంగా ఆరు రోజులుగా జరిగిన వేడుకల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సర్కిల్ సిఐ శశిధర్ రెడ్డి,ఎస్ఐ రాజశేఖర్,ల ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో యాజ్ఞికులు సముద్రాల శ్రీనివాస చార్యులు అనంతచారీ కుమారాచార్యులు,డింగరి కృష్ణ చైతన్య చార్యులు,శ్రీకాంతా చార్యులు,నవీన్ చార్యులు నరసింహ చార్యులు,సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎం,సోలార్ ఎనర్జీ డైరెక్టర్లు,ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ దంపతులు ఆలయ ధర్మకర్త కీర్తిశేషులు కల్వకుంట్ల సురేందర్ రావు కుటుంబ సభ్యులు,సీఐ శశిధర్ రెడ్డి,ఎస్సై రాజశేఖర్,ఆలయ కమిటీ సభ్యులు నలువల సమ్మయ్య యాదవ్, శంకర్ రావు,హనుమాన్ దీక్ష స్వాములు,మహిళా సేవా సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఐఆర్డీపీఆర్ లో అంతర్జాతీయ శిక్షణ





**రాజేంద్రనగర్,మే22(సూర్య రేఖ)** ఎన్ఐఆర్డీపీఆర్ రిపబ్లిక్ ఆఫ్ మాల్దీవులు-రెగ్ నుండి 30 మంది అధికారులకు అంతర్గత ఆడిట్ పై 16 రోజుల అంతర్జాతీయ శిక్షణను నిర్వహిస్తుంది.నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయితీ రాజ్ 2025 మే 19న మాల్దీవులు రిపబ్లిక్ నుండి స్థానిక ప్రభుత్వ సంస్థ యొక్క వివిధ కౌన్సిల్స్ నుండి 30 మంది అధికారులతో కూడిన తొమ్మిదవ బ్యాచ్ కోసం 16 రోజుల అంతర్గత ఆడిట్ లో అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమంను ప్రారంభించింది.ఈ అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పాన్సర్ చేస్తుంది.ఈ కార్యక్రమం అంతర్గత ఆడిట్ పై ఉంది,ఇందులో ఖాతాలు మరియు ఆడిట్ రంగంలో అపార అనుభవం ఉన్న సీనియర్ రిసోర్స్ పర్సన్,భారత కంప్ట్రోలర్ జనరల్,ఆడిట్ అండ్ అకౌంట్స్ విభాగంలో పనిచేసిన సైద్ధాంతిక సెషన్లు రెండూ ఉంటాయి. నిజ సమయ అనుభవాలను హైదరాబాద్‌లోని జిహెచ్ఎంసి (క్రైరతాబాద్ శేరిలింగంపల్లి) జోనల్ కార్యాలయాలకు తీసుకెళ్లడం ద్వారా ప్రదర్శించబడుతుంది.ఈ 16 రోజుల పర్యటనలో వరంగల్‌కు ఒక అధ్యయన పర్యటన కూడా ఉంది,ఇక్కడ అధికారులు భారతదేశంలోని గ్రామీణ ప్రజల జీవనోపాధిని పెంపొందించడానికి అమలు చేయబడిన అన్ని పథకాల డిజిటలైజేషన్‌ను అర్థం చేసుకోవడానికి భారతదేశంలోని పిఆర్ ఐలలో (జిల్లా పరిషత్ మండల పంచాయతీ గ్రామ పంచాయతీ స్థాయిలలో) అంతర్గత ఆడిట్ విధానాన్ని వీక్షిస్తారు.అలాగే పిఆర్ఐలు యుఎల్ బీలలో వివిధ స్థాయిలలో పారదర్శకత,జవాబుదారీతనం ఎలా నిర్వహించబడుతుందో ప్రదర్శించడానికి సమన్వయంతో ఈ శిక్షణ జూన్ 02న ముగుస్తుంది. అలాగే ఈ అధికారులు తెలంగాణలోని



హైదరాబాద్, చుట్టుపక్కల ఉన్న గోల్కొండ,ట్యాంక్ బండ్,చార్మినార్,రామోజీ ఫిల్మ్ సిటీ వంటి వివిధ సాంస్కృతిక,వారసత్వ ప్రదేశాలను సందర్శిస్తారు.

## ఎల్లారెడ్డికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు తీసుకురావడమే తన లక్ష్యం..

**ఎమ్మెల్యే మదన్ మోహన్**



**కామారెడ్డి,మే22(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు భూమన్న-మానసకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది.ఇందులో భాగంగా బుధవారం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ మంజురు పత్రాలు అందచేసి ఇంటి నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ...గత 20 సంవత్సరాల నుండి ఎల్లారెడ్డి నియోజకవర్గ పేదలు సొంత ఇంటి కల కలగనే మిగిలిపోయింద ని గత ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే నియోజకవర్గానికి 3500 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజలకు సొంత ఇల్లు ఉండడం కల అని అన్నారు.ఇంటి నిర్మాణం కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భూమి పూజ చేసినందుకు చాల సంతోషంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,గృహ నిర్మాణ శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, లకు కృతజ్ఞతలు తెలిపారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య..

**అత్తాపూర్‌లో విషాదం..ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య**

**రాజేంద్రనగర్,మే22 (సూర్యరేఖ)**అత్తాపూర్ తేజస్వినగర్ కాలనీలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...అత్తాపూర్ తేజస్వినగర్ కాలనీలో నివాసం ఉండే గోపాల్ (51) రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకున్నాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుని వివరాలను సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుడి నివాసంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం..





**శివంపేట,మే 22(సూర్యరేఖ)** శివంపేట్ మండలం కొంతాన్ పల్లి గ్రామంలో కుల్ల యాదయ్య కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న మరణించడం జరిగింది. గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రజాసేవకుడు,ఆపద్బాంధవుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల కర్ణాకర్ రెడ్డి తన సొంత నిధులనుండి రూ.5 వేలను మృతి చెందిన కుటుంబానికి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జంగం దేవలింగం,జంగం భూమలింగం,కుల్ల వెంకటేష్,కుల్ల శ్యామ్,కుల్ల కుమార్,కుల్ల కర్ణాకర్,బ్యాగరి నాగరాజు,బ్యాగరీ లక్ష్మణ్,కుల్ల అనిల్,కుల్ల బాలకృష్ణ,కాలకంటి నర్సింలు,కుల్ల అరుణ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ బలోపేతానికి కృషి





## రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,మే22(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం జిహెచ్ఎంసి సర్కిల్ 11 సంబంధించిన మైలార్ దేవులపల్లి డివిజన్ కాటేదాన్ సెక్షన్ అత్తాపూర్ డివిజన్ సంబంధించిన పలు ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో మరికొన్ని చోట్ల దెబ్బ తినడంతో డివిజన్లో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వారి సమస్యలు తీర్చలేకపోతున్నామని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వినిపించుకోవడంతో తక్షణమే స్పందించిన ఎంపీ ఢిల్లీ పార్లమెంట్ సమావేశాల్లో ఉన్నందున అందుబాటులో లేకపోవడంతో జలమండలి సాంక్షన్ పనుల కోసం తన కార్యాలయం నుంచి నియోజకవర్గానికి సంబంధించిన డివిజన్లో మంజూరు పనుల విన్నప ప్రతి బాధిక సంబంధించిన పత్రాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని ఖైరతాబాద్ జలమండలి ఎండీ అశోక్ రెడ్డికి అందజేయడం జరిగింది.అనంతరం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఫోన్లో ఎండీకి వివరాలు తెలుపుతూ ప్రత్యేక చొరవ తీసుకొని పనులు శాంక్షన్ చేయవలసిందిగా కోరడం జరిగింది.ఈ సందర్భంగా ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులు ఎస్టిమేషన్ ఐ పనులు మంజూరు కాకపోవడం పనులు పెండింగ్ పడడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చొరవ తీసుకొని పనులు మంజూరు చేయవలసిందిగా వినిపించడం జరిగింది.సానుకూలంగా స్పందించిన ఎండీ వీలైనంత త్వరగా పనులను మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మొంద్ర కొమరయ్య,జయనంద్ రెడ్డి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం..



**రామాయంపేట,మే21(సూర్యరేఖ)**రామాయంపేట పట్టణంలోని రాజేంద్ర నగర్ కాలనీలో గురువారం అర్వియం హాస్పిటల్ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సుప్రభాత రావు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పోచమ్మల అశ్విని శ్రీనివాస్ మాట్లాడుతూ...ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ ఎముకలు స్త్రీలు, పిల్లలకు వైద్యం,కంటి,దంత,చాతి,గుండె వైద్యం,క్యాన్సర్ తదితర రోగులకు పరీక్షలు చేసి ఈ శిభిరంలో డాక్టర్ల సలహా మేరకు 300 రోగులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులను పంపిణి చేశారు.50మంది రోగులను గుర్తించి హాస్పిటల్ కు బస్సులో తీసుకుని వెళ్ళడం జరిగిందని తెలిపారు.ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేసినందుకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఆర్వియం ఆసుపత్రి డాక్టర్లు,శ్రావ్య,లోహిత,అజయ్ కుమార్,శివాని మార్కెటింగ్ మేనేజర్ మంచినీళ్ళ లక్ష్మణ్,నర్సులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు దోమకొండ యాదగిరి,అల్లాడి వెంకటేష్,చింతల స్వామి,వినయ్ సాగర్,బిజెపి పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి, వెలుముల రమేష్, నాయకులు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# నగరంలో విస్తృతంగా ఫైర్ మాక్ డ్రిల్స్..







**అగ్నిమాపక శాఖ చైతన్య కార్యక్రమాలు**

**రాజేంద్రనగర్,మే22(సూర్యరేఖ)** చార్మినార్ గుల్జార్ హౌస్ లో భారీ అగ్ని ప్రమాదం నేపథ్యంలో అగ్ని మాపకశాఖ అధికారులు ప్రజలను చైతన్య పరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.అగ్ని ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో ఫైర్ మాక్ డ్రిల్ లను నిర్వహిస్తున్నారు.చిన్న నిర్లక్ష్యం ఇంత ప్రమాదానికి దారితీస్తుందో ప్రజలకు వివరిస్తున్నారు.ఇందులో భాగంగా రాజేంద్రనగర్ ఫైర్ స్టేషన్ అధికారులు అత్తాపూర్ డివిజన్లోని లక్ష్మీరాం హరన్ అపార్ట్మెంట్లో గురువారం ఫైర్ మాక్ డ్రిల్ ను నిర్వహించారు. అగ్నిమాపక శాఖ అధికారులు శ్రీనివాసు చంద్రనాయక్,లు ఇతర సిబ్బందితో కలిసి పెద్ద ఎత్తున మార్క్ డ్రిల్ ను నిర్వహించారు.ఈ మార్క్ డ్రిల్లులో మహిళలు పిల్లలు,పెద్దలు అన్ని ప్రమాదాల నుంచి ఎలా తప్పించుకోవాలని విషయంపై ప్రాక్టికల్గా చేసి చూపించారు.ప్రజల అవగాహనతో అప్రమత్తంగా ఉండడంవల్ల ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చని రంగారెడ్డి జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ వెల్లడించారు.ప్రజలలో అవగాహన పెంచడానికి అగ్నిమాపక శాఖ తీసుకుంటున్న చర్యల అభినందనీయమని సామాజిక కార్యకర్త లక్ష్మీ రామ్ హరన్ అసోసియేషన్ ప్రతినిధి మేడం మధుసూదన్ రావు అన్నారు.

## ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను పరిశీలించిన డీఈఓ రాధాకిషన్..



**రామాయంపేట,మే21 (సూర్యరేఖ)** రామాయంపేట మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు జరుగుతున్నాయి.ఈ శిక్షణ తరగతులను గురువారం జిల్లా డీఈఓ రాధాకిషన్ పరిశీలించారు.ఈ సందర్భంగా డిఈఓ రాధాకిషన్ మాట్లాడుతూ...ముందస్తు బడిబాట చేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, అన్ని వసతులు కల్పించాలన్నారు.ప్రభుత్వ పాఠశాల వైపు విద్యార్థులను ఆకర్షించాలని శిక్షణలో నేర్చుకున్న తెలుసుకున్న అన్ని విషయాలను పాఠశాల స్థాయిలో అమలుపరచి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు.ఈ శిక్షణ తీసుకుంటున్న ఆటువంటి ఉపాధ్యాయులను కోరడం జరిగిందన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మండల ఎంఈఓ శ్రీనివాస్, తాహసిల్దార్,లుపాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో దుర్గం చెరువు తరహా కేబుల్ బ్రిడ్జి

**ఖమ్మం :** హైదరాబాద్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి నగరంలో ఒక ప్రముఖ పర్యాటక ప్రదేశంగా మారింది. రాత్రి వేళల్లో వెలిగే రంగురంగుల విద్యుద్దీపాలతో ఇది సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తూనే.. ఒక అద్భుతమైన దృశ్యంగా నిలుస్తుంది. అటువంటి కేబుల్ బ్రిడ్జినే ఖమ్మం పట్టణంలోనూ అందుబాటులోకి రానుంది.ఖమ్మం నగరంలో దుర్గం చెరువు తరహాలో మున్నేరు నదిపై నిర్మిస్తున్న సుందరమైన కేబుల్ బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయి. దాదాపు రూ.180 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ వంతెన ఖమ్మం నగరానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకురానుంది. వాహనాల రాకపోకలతో పాటు పర్యాటకులు సేదతీరేందుకు వీలుగా విశాలమైన ఫుట్‌పాత్‌లు, రంగురంగుల విద్యుత్ దీపాలు, ఇతర ఆకర్షణీయమైన హంగులు ఏర్పాటు చేయనున్నారు.వచ్చే వర్షాకాలం నాటికి వంతెన పిల్లర్లు స్లాబ్ స్థాయికి చేరుకునేలా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ఏడాది వరదల కారణంగా పనులు నిలిచిపోయినప్పటికీ.. ఈసారి వరదలను తట్టుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే నదికి ఇరువైపులా 15 పిల్లర్ల నిర్మాణం పూర్తయింది. వీటిపై కాంక్రీట్ స్లాబ్‌లను అమర్చే ప్రక్రియ జరుగుతోంది. వంతెనపై నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి అవసరమైన 128 కాంక్రీట్ సెగ్మెంట్లలో 50 శాతం ఇప్పటికే అమర్చారు.ముఖ్యంగా, నది మధ్యలో నిర్మించాల్సిన రెండు ప్రధాన పిల్లర్లు (ఖ-7, ఖ-8), వీటిపైనే వంతెన తీగల నిర్మాణం ఆధారపడి ఉంటుంది, వాటి కాంక్రీట్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రత్యేకమైన కేబుల్ బ్రిడ్జి నమూనా నది మధ్యలో ఎక్కువ పిల్లర్ల అవసరాన్ని తగ్గిస్తుంది. కేవలం ఈ రెండు పిల్లర్ల నుండి అమర్చే బలమైన కేబుల్ బ్రిడ్జి పూర్తి భారాన్ని మోస్తాయి. బ్రిడ్జి 21 మీటర్ల వెడల్పుతో, మధ్యలో డివైడర్‌తో పాటు నాలుగు వరుసల రహదారిని, ఇరువైపులా ఫుట్‌పాత్‌లను కలిగి ఉంటుంది. ప్రస్తుతం పాత వంతెనపై రాకపోకలు నిలిపేశారు. అప్రోచ్ రోడ్డు పనులు వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే రాకపోకలను పునరుద్ధరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఈ తీగల వంతెన పూర్తయితే ఖమ్మం నగరం ఒక కొత్త పర్యాటక ప్రాంతంగా మారుతుందని అధికారులు చెబుతున్నారు.

## రేవంత్ కాళ్లకు మొక్కిన ఐఏఎస్ సీఎస్ సీరియస్ వార్నింగ్

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అచ్చంపేటలో పర్యటించారు. అక్కడ ఓ సభలో ప్రసంగించారు. ఆ సమయంలో ఐఏఎస్ అధికారి డా. ఎ. శరత్ ఆయన కాళ్లు మొక్కారు. ఈ ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అచ్చంపేటలోని అమ్రాబాద్ మండలం మాచారంలో ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించిన సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఓ ప్రభుత్వ ఆయన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్ననగా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీగా పని చేస్తున్న ఐఏఎస్ ఏ.శరత్ ఆయన కాళ్లు మొక్కారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఇక్కడ ఐఏఎస్ కాళ్లు మొక్కిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గమనించనట్టు తెలుస్తోంది. కానీ సోషల్ మీడియాలో ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో సదరు ఐఏఎస్ అధికారిపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది.ఐఏఎస్ అధికారి శరత్ వ్యవహారం వివాదాస్పదం అయింది. దీంతో తెలంగాణ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు సీరియస్ అయ్యారు. ప్రభుత్వ అధికారులందరికీ కీలక సూచనలు చేస్తూ సర్క్యులర్ పంపించారు. ప్రభుత్వ సమావేశాల్లో కానీ.. ప్రజా సమావేశాల్లో కానీ అధికారులు ఎవరూ అనుచితంగా ప్రవర్తించవద్దని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరారు. 1968 ఏఐఎస్ రూల్స్ కు అనుగుమంగా మసలుకోవాలన్నారు. అధికారుల ప్రవర్తన ప్రజల్లో నమ్మకం పెరిగేలా ఉండాలి కానీ.. తగ్గేలా ..నవ్వుల పాలయ్యేలా ఉండకూడదన్నారు. ఏఎస్ అధికారులు రాజకీయ నాయకులతో ఉన్నపుడు బాధ్యతగా వ్యవరించాలి అంటూ తెలంగాణ సీఎస్ రామకృష్ణ మండిపడ్డారు. ఐఏఎస్ అధికారులు ఆల్ ఇండియా సర్వీసెస్ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించకూడదని.. ప్రజా సమావేశాల్లో పాల్గొన్నప్పుడు అనుచిత ప్రవర్తన మానుకోవాలని అన్నారు. ఐఏఎస్ అధికారులే ఇలా ప్రవర్తిస్తే ప్రజల్లో అధికారుల పట్ల ఉన్న నమ్మకం తగ్గుతుందని ప్రభుత్వం హెచ్చరించింది. అధికారి ఎల్లప్పుడు పరిపూర్ణ నిజాయితీతో ఉండాలని సూచించింది.

ఇకపై ఇలాంటి చర్యలు జరిగే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పింది. ఐఏఎస్ అధికారుల అనుచిత ప్రవర్తనపై క్రమశిక్షణ చర్యలు తప్పవని..ప్రజల్లో గౌరవాన్ని నిలబెట్టుకోవాలంటే అధికారుల తీరు మారాలని సీఎస్ చాలా గట్టిగా చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కూడా 1964 తెలంగాణ సివిల్ సర్వీసెస్ రూల్స్ అతిక్రమించొద్దు అని ఆదేశాలు జారీ చేసింది. గతంలో తెలంగాణ సీఎం కేసీఆర్ .. కలెక్టర్ల కార్యాలయాలను ప్రారంభించడానికి వెళ్లినప్పుడల్లా అక్కడి అధికారులు కేసీఆర్ కాళ్లకు మొక్కేవారు.

## శ్రీ పంచముఖాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవం అంగరంగ వైభవం..



**రామాయంపేట,మే21 (సూర్యపేట)** రామాయంపేట పట్టణంలోని రెడ్డికాలనీలో గురువారం శ్రీ పంచముఖాంజనేయ శివ పంచాయతన సహిత నవగ్రహ దేవాలయ సప్తమ వార్షికోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ఉదయం 5 గంటల నుండి ప్రారంభమైంది.అందులో భాగంగా అర్చకులు రవితేజ శర్మ పంతులు ఆధ్వర్యంలో గణపతి పూజ, గౌరీ పూజ,స్వస్తి పుణ్యహవాచనం మండపారాధన, కలశస్థాపన తదనంతరం కంకణధారణ,పంచామృత అభిషేకనం గణపతి,మహా మృత్యుంజయ, సుదర్శన,త్రిగునాత్మిక మూలమంత్ర నవగ్రహా,హోమ కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే తదుపరి ఆలయ ప్రాంగణంలో అర్చకులు భక్తులతో కుంకుమార్చాన కార్యక్రమం నిర్వహించారు.తదనంతరం మధ్యాహ్నం ఆలయ ఆవరణలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని భక్తులు ఆలయ కమిటీ సభ్యులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మైలార్ దేవ్ పల్లిలో శుభోదయం..






**రాజేంద్రనగర్,మే22(సూర్యరేఖ)** శుభోదయం కార్యక్రమాన్ని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ కురుమ,బీఆర్ఎస్ నాయకులతో కలిసి పద్మశాలిపురంలో నిర్వహించడం జరిగింది. పద్మశాలిపురం,మధువన్ కాలనీ,ఆప్కోకాలనీ హౌసింగ్ బోర్డ్,టిఎన్జీవోఎస్, ఆదర్శకాలనీలో దాదాపుగా 25 నుంచి 30 వేల జనాభా నివసిస్తున్న ఈ కాలనీల అన్నీటికి ఉన్నది ఒకటే స్మశాన వాటిక మాత్రమే..ఎవరన్నా చనిపోతే కనీసం కాళ్లు కడుక్కోవడానికి నీళ్లు లేని పరిస్థితి,కాళ్లు కడుక్కోవాలన్నా బిందెలో నీళ్లు తేవాలన్నా.. స్నానం చేయాలన్న చివరికి ఎముకలు ఏరాలన్న కని నీళ్లే అవసరం కూర్చోవడానికి దేవుడే దిక్కు సరిగ్గా నిలబడడానికి కూడా లేని పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా స్వర్గ ధామం పేరు మీద ఎంతో సుందరంగా స్మశాన వాటికలు నిర్మిస్తే మైలార్ దేవ్ పల్లి డివిజన్లలో మాత్రం దానికి విరుద్ధంగా శవాన్ని స్మశాన వాటికలోనికి తీసుకువెళ్తే శవాలె భయపడే పరిస్థితిలో మైలార్ దేవ్ పల్లిలోని స్మశాన వాటికల పరిస్థితి ఉందన్నారు.మరి రోడ్ల విషయానికొస్తే ఇక్కడ చూసిన స్విమ్మింగ్ పూల్ ని తలపించేలా రోడ్లు తయారయ్యాయి.20 సంవత్సరాల క్రితం సబితా ఇంద్రారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు వేయించిన రోడ్లే,డ్రైనేజ్ పైపు లైన్ లే.. కనీసం నాయకులు ఆరోడ్లని మరమ్మత్తులు చేయించలేని పరిస్థితి మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో ఉందన్నారు. ప్రజలు ఇలాంటి నాయకులను మనము ఎన్నుకున్నదని ఛీకొడుతున్నా పరిస్థితి. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు పద్మశాలిపురం చుట్టు పక్కల ఉన్న కాలనీలో రోడ్లను మరమ్మత్తు చేయించి స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించగలరని బస్తీవాసులు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్,ఎన్ రాము యాదవ్,రాజేష్ యాదవ్ సూర్యం చిరంజీవి,జగదీష్,అరుణ్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్,జి.రాజు,అశోక్ కుమార్ వెంకట రమణ,ఉప్పల్ శ్రీను,భగవాన్ దాస్ భాస్కర్ ఈశ్వర్,వెంకటేష్,కార్తీక్,మల్లేష్ ముదిరాజ్ భూదేవి సరిత మహేష్ స్వరూప,రమేష్,రాజ్ కుమార్ ప్రవీణ్ సన్నీ,అశోక్,రాఘవేందర్ పాండు నరేష్ బస్తివాసులు బిఆర్ఎస్ నాయకులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైదవనగర్ లో ఆధ్యాత్మిక వాతావరణం





**రాజేంద్రనగర్,మే22(సూర్యరేఖ)**ఒక వైపు ప్రణవ భక్త సమాజం శతాబ్ది ఉత్సవాలు..మరో వైపు అట్టహాసంగా శ్రీనల్లపోచమ్మ దేవాలయ ప్రతిష్టఉత్సవాలు. ఇంకో వైపు శ్రీ పోచమ్మ దేవాలయ వార్షికోత్సవం..ఇలా అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్ గూడ (హైదవనగర్)ఎటు చూసిన ఆధ్యాత్మిక వాతావరణంతో ఆ పరిసరాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి.శ్రీ ప్రణవ భక్త సమాజం ఏకశత పంచోత్తర మహోత్సవాలు ఈ నెల 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి.ఇందుకోసం హైదర్ గూడ గాంధీ భవన్ వద్ద భారీ ఏర్పాట్లు చేశారు.శుక్రవారం ఉదయం 8 గంటలకు ధ్వజారోహణం,ప్రవణ పతాకావిష్కరణతో పాటు అంఖడ దీపారాధనతో ఉత్సవాలు మొదలు కానున్నాయి.ఈ సందర్భంగా మహాత్ముల ఉపన్యాసానాలు,దీవ్య ప్రచనములు ఉంటాయని,ప్రణవభక్త సమాజం ఆధ్యక్షుడు మొంద్ర నర్సింహా తెలిపారు.అలాగే ఉదయం 11 గంటల సమయంలో శ్రీ దత్తాత్రేయ ఆ శ్రమ ఆధి పతులు శ్రీశ్రీ శంకరానందగిరి స్వామి,శ్రీరామ కోటి జపయజ ఆశ్రమం దయానందగిరి స్వామి ప్రవచనములు ఉంటాయని తెలిపారు.రెండవ రోజు శనివారం శ్రీ సుదర్శన శ్రీలక్ష్మీ నరసింహస్వామి హోమంతో ఆధ్యాతిక కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి.ప్రత్యేకంగా పద్మశ్రీ అవార్డు గ్రహిత,సహస్ర అవధాని డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మ ప్రవచనాలు ఉంటుంది. తిరిగి ఆదివారం గణపతి సహిత రుద్ర హోమం హర్ణహుతి,హారతి ఉంటాయి. శంకరానందగిరి స్వామి,వీరానంద బ్రహ్మచారి పరిశుద్ధానందస్వామి ప్రవచనాలు ఉంటాయి. ఆదివారం మధ్యాహ్నం 1 గంటలకు హారతి శాంతిమంత్రంతో కూడిన పూర్ణహుతితో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా పుర ప్రముఖులు, మహాత్ములకు సన్మానించనున్నట్లు మొంద్ర నర్సింహా తెలిపారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ఉంటుందని చెప్పారు.ఈ ఉత్సవాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని భగవత్ కృపకు పాత్రులు కావాలని ప్రణవభక్త సమాజం బాధ్యులు ననివెల్లి కృష్ణ,పుస్తకాల అశోక్,బర్ల మల్లారెడ్డి,కొండమీది హరినాథ్ ఎన్.బి.హరినాథ్,ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి,కొలన్ సుభాష్ రెడ్డి,మ్యాడం రామేశ్వర్రావు,కొమురయ్య విజ్ఞప్తి చేశారు.

# ఏసీ కంప్రెసరే కారణం...

# తేల్చి చెప్పిన ప్రాధమిక నివేదిక

హైదరాబాద్: హైదరాబాద్ చార్మినార్ సమీపంలోని గుల్జార్ హౌస్‌లో ఆదివారం తెల్లవారుజామున ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 8 మంది చిన్నారులతో సహా మె?త్తం 17 మంది మృతి చెందారు. ఈ దుర్ఘటన పాతబస్తీలో తీవ్ర విషాదాన్ని నింపింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగాయని ప్రాథమికంగా అంచనా వేసినా.. తాజాగా ప్రమాదానికి గల కారణాన్ని అధికారులు తేల్చారు. ఏసీ కంప్రెసర్ పేలి పోవటం వల్లే మంటలు చెలరేగాయని అన్నారు. ఆ తర్వాత మంటలు క్షణాల్లోనే వ్యాపించినట్లు చెప్పారుచెక్కతో చేసిన మెట్లు, విద్యుత్ మీటర్ బోర్డు, పార్కింగ్‌లో నిలిపి ఉంచిన వాహనాల సీటు కవర్లు, పెట్రోల్ ట్యాంక్ బ్లాస్ట్ కవటం వంటివి క్షణాల్లోనే జరిగిపోయాయని చెప్పారు. జీ+2 ఇంట్లో కింది అంతస్తులో నగల దుకాణం ఉండగా.. రెండో అంతస్తులో ఉన్న ఇంట్లో ప్రహ్లాద్ కుటుంబం నివాసం ఉంటుందని అన్నారు. మె?త్తం 10 గదులకు గాను.. 8 గదుల్లో ఏసీలు ఉన్నట్లు చెప్పారు. ఆ ఇంటికి సరైన వెంటిలేషన్ లేకపోవటంతో ఏసీల వినియోగం పెరిగిందని.. ఎండాకాలంలో ఏసీలను విపరీతంగా వాడడం, కంప్రెసర్లు సైతం ఇరుకు సందులోనే బిగించటంతో వాటిపై ఒత్తడి పెరిగి కంప్రెసర్ పేలినట్లు అధికారులు వెల్లడించారు. జీ+2 ఇంట్లో కింది అంతస్తులో ముత్యాల దుకాణం ఉంది. రెండో అంతస్తులో ప్రహ్లాద్ కుటుంబం నివాసం ఉంటుంది. మొత్తం 10 గదులు ఉన్నాయి. 7 గదుల్లో ఏసీలు ఉన్నాయి. ఆ ఇంటికి సరైన వెంటిలేషన్ లేకపోవటంతో ఏసీల వినియోగం పెరిగిందని.. ఎండా కాలంలో ఏసీలను విపరీతంగా వాడటం, కంప్రెషర్లు సైతం ఇరుకు సందులోనే బిగించటంతో వాటిపై ఒత్తిడి పెరిగి కంప్రెషర్ పేలినట్లు అధికారులు వివరించారు.ఇక ఈ ఘటనపై మానవ హక్కుల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ దుర్ఘటనను సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్, అగ్నిమాపక శాఖ డీజీ, టీఎస్ఎస్‌పీడీసీఎల్‌కు హెచ్ఆర్సీ నోటీసులు జారీ చేసింది. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి నివేదికను జూన్ 30వ తేదీలోగా సమర్పించాలని ఆదేశించింది. కాగా, హైదరాబాద్ నగరంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదాల్లో ఇంత మంది మరణించటం ఇదే తొలిసారి. ఈ విషాదకర ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తెలుగు రాష్ట్రాల సీఎంలు సహా పలువురు సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించాయి.

## దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ

-మొదటిపేజీ తరువాయి

తెచ్చుకున్నారు. దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పారు. మా దేశాన్ని మేం రక్షించుకోగలుగుతాం.. ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ఆమె ఆనాడే స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబితే కాల్పుల విరమణ చేసిన పరిస్థితి ఇప్పటి కేంద్ర ప్రభుత్వానిది. రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా భాజపా నాయకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రానికి అండగా నిలబడాల్సిన సమయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బయటకు రాలేదు. మేం బయటకు వచ్చి మద్దతు తెలిపాం. ఆనాడు కనీసం మమ్మల్ని అభినందించని వ్యక్తి.. ఈరోజు రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారు. తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే కిషన్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారు. సెక్రటేరియట్ దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేశారు. సంకుచిత మనస్తత్వం కలిగిన కొందరు ఆ వ్యాఖ్యలు చేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబానిది, కాంగ్రెస్ పార్టీది. దేశ రక్షణ కోసం భారత జవాన్లకు అండగా నిలబడతాం.. అది మా బాధ్యత. దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం.. దేశ భద్రతకు కట్టుబడి పనిచేస్తాం” అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## మంత్రి ఉత్తమ్ హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్



**సూర్యాపేట:** తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌కు ప్రమాదం తప్పింది. ఉత్తమ్ హెలికాప్టర్ కోదాడలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. వాతావరణ శాఖ అధికారుల సూచన మేరకు అత్యవసరంగా ల్యాండ్ అయినట్టు తెలిసింది. వివరాల ప్రకారం.. మంత్రి ఉత్తమ్ కుమార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. హుజూర్‌నగర్ మండలం మేళ్లచెరువులో హెలికాప్టర్ ల్యాండ్ కావాల్సి ఉండగా.. వాతావరణశాఖ అధికారుల సూచన మేరకు అత్యవసరంగా ల్యాండ్ చేశారు. కమ్ముకున్న మబ్బులు, గాలివాన నేపథ్యంలో పైలట్ అప్రమత్తమయ్యారు. దీంతో, అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అనంతరం, మంత్రి ఉత్తమ్ కుమార్.. కోదాడ నుంచి హుజూర్ నగర్‌కు రోడ్డు మార్గంలో వెళ్లిపోయారు.

## కాంగ్రెస్, భాజపా నాటకంలో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. ప్రజాపాలన.. కమీషన్ల పాలనగా మారిందని ఆరోపించారు. “ఎన్ని నోటీసులు ఇచ్చినా అవన్నీ దూదిపింజల్లా ఎగిరిపోతాయి. న్యాయం, ధర్మం గెలుస్తాయి.. నిజాయతీ ఎప్పటికీ ఓడిపోదు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి చనిపోతే ఇంకా మృతదేహాలు బయటకు తీయలేదు. నల్గొండలో సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలింది.. ఇప్పటికీ చర్యల్లేవు. ఆరు గ్యారంటీలు అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది. రూ.4 వేల పింఛన్ల మాట ఏమైంది” అని కేటీఆర్ ప్రశ్నించారు.

## టీకాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావుకు షోకాజ్ నోటీసులు... కారణం ఇదే!

**టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై వ్యాఖ్యలు, నిరసనలే కారణం**

**క్రమశిక్షణ ఉల్లంఘించారన్న జాతీయ మహిళా కాంగ్రెస్**

**ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని సునీతా రావుకు ఆదేశం**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత వ్యవహారాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుకు పార్టీ అధిష్ఠానం షోకాజ్ నోటీసులు జారీ చేయడం కలకలం రేపుతోంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌పై ఆమె చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమాలపై కాంగ్రెస్ హైకమాండ్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. క్రమశిక్షణ నియమావళిని ఉల్లంఘించిన కారణంగా సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఈ నోటీసులు పంపినట్లు సమాచారం. పార్టీలో ఏవైనా సమస్యలుంటే అంతర్గత వేదికలపై చర్చించాలని, బహిరంగంగా ఆరోపణలు చేయడం, నిరసనలకు దిగడం సరికాదని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నోటీసులో, సునీతా రావు తన వైఖరిపై ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నిర్దేశిత గడువులోగా సమాధానం రాకపోతే, కాంగ్రెస్ పార్టీ నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించినట్లు సమాచారం. కొద్ది రోజుల క్రితం సునీతా రావు, గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఛాంబర్ ఎదుట కొందరు మహిళా నాయకులతో కలిసి ధర్నాకు దిగిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీలో మహిళా నేతలకు నామినేటెడ్ పదవుల కేటాయింపులో అన్యాయం జరుగుతోందని, వారికి సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వం, కార్పొరేషన్ పదవుల్లోనూ మహిళలకు తగిన వాటా దక్కడం లేదని, పార్టీ నాయకత్వం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా, మహేష్ గౌడ్ తన బంధువులకే పదవులు కట్టబెడుతున్నారంటూ ఆమె చేసిన ఆరోపణలు పార్టీలో తీవ్ర దుమారం రేపాయి. అధికార పార్టీలో ఉంటూ, పార్టీ కార్యాలయంలోనే టీపీసీసీ అధ్యక్షుడిపై ఆరోపణలు చేస్తూ నిరసనకు దిగడాన్ని జాతీయ మహిళా కాంగ్రెస్ నాయకత్వం సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే సునీతా రావుకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ కోరినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## తీరనున్న 3 జిల్లాల ప్రజల ఆశలు

**నిజామాబాద్ :** దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆర్మూర్ జగిత్యాల మంచిర్యాల ప్రజల చిరకాల వాంఛ నెరవేర ఉంది. జాతీయ రహదారి 63 నువ్వు అభివృద్ధి పరుస్తూ నాలుగు లైన్ల రహదారిగా తీర్చిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ కృషి మేరకు పనులు ప్రారంభం కానున్నాయి. మేరకు ప్రధానమంత్రి కార్యాలయం ఆర్మూరు, జగిత్యాల, మంచిర్యాల హైవే నిర్మాణానికి పర్యావరణ అనుమతులను మంజూరు చేసింది. చాలా కాలం నుంచి ఉన్న ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతుంది.దీనికి సంబంధించి త్వరలో టెండర్లు ఆహ్వానించి మూడేళ్లలో నిర్మాణం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఎన్ హెచ్ 63 నీ నాలుగు లైన్లుగా విస్తరించి, పట్టణాలు మరియు గ్రామాల దగ్గర బైపాస్ నిర్మించబోతున్నారు. ఈ మొత్తం ప్రాజెక్టు పూర్తి అవడానికి రూ.3,850 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి కలలు కంటున్న కలలు త్వరలో నెరవేరబోతున్నాయి.ఏళ్ల తరబడి ఆర్మూరు, జగిత్యాల, మంచిర్యాల ప్రాంతానికి చెందిన ప్రజలు ఎదురుచూస్తున్న హైవేకు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది. తాజాగా ఈ రోడ్డు నిర్మాణానికి వీలుగా ఉండే విధంగా అటవీ మరియు పర్యావరణ అనుమతులు కూడా లభించాయి. దాంతో త్వరలో టెండర్లు పిలిచి నిర్మాణ పనులను చేపడతారు. మరో మూడు ఏళ్లలో ఈ హైవే పూర్తవుతుందని తెలుస్తుంది.ఎన్ హెచ్ 63 ప్రస్తుతం రెండు వరుసలుగా ఉంది. ఈ దారిలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో దీనిని నాలుగు లైన్లుగా నిర్మించాలంటే చాలామంది ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి డిమాండ్ చేస్తున్నారు. డబుల్ ట్రాక్ రోడ్లో చాలామంది ప్రమాదాలకు గురయ్యారు.